మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 17-12-2025 | సంపుటి : 14 | సంచిక :191 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 17-12-2025 | Volume :14 | Issue:191 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్సవం



హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : శీతాకాల విరామానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం హైదరాబాద్ రాకబోతోంది. రేపు మధ్యాహ్నం 2.25 గంటలకు ఆమె ప్రత్యేక విమానంలో హకీంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరనున్నారు.డిసెంబర్ 17 నుంచి 22వ తేదీ వరకు మొత్తం ఐదు రోజుల పాటు ఆమె బొల్లారంలోని రాష్ట్రపతి నివాసంలో బస చేస్తారు. డిసెంబర్ 19న ఉదయం 11 గంటలకు రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఆల్ ఇండియా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల నేషనల్ కాన్ఫరెన్స్‌ను రాష్ట్రపతి ప్రారంభించనున్నారు.డిసెంబర్ 20న గచ్చిబౌలిలోని శాంతి సరోవర్‌లో జరిగే సదస్సులో ఆమె హాజరు కావడానికి ప్లాన్ చేశారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో భద్రతా ఏర్పాట్లను ప్రభుత్వం సమీక్షించింది. సైబరాబాద్ పరిధిలో డ్రోన్ల ఎగురవేతకు పరిమితులు విధించగా, అల్వాల్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో 17 నుంచి 22 వరకు డ్రోన్లు, పారా-గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల ఎగుర వేత నిషేధించబడింది. భద్రతా చర్యల కోసం బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద ఉన్నత పోలీస్ అధికారులు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.


పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

## ముఖ్య కారణం ఇదే..



2 లో

# విజన్ అద్భుతం



- సోనియా గాంధీతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి
- 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ సమర్పణ
- రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చ
- రేవంత్ రెడ్డి దార్శనికతను అభినందించిన సోనియా

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాడు ఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ఆమెకు అందజేసి, రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి సోనియా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) తెలిపింది. ఇటీవల డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' వివరాలను కూడా ఆమెకు తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధిపై రేవంత్ రెడ్డి దార్శనికతను సోనియా గాంధీ అభినందించారు. విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ, ముఖ్యమంత్రికి తన శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఏమిటీ విజన్ డాక్యుమెంట్?

'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్ ప్రకారం, రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో భాగంగా 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకోవాలని నిర్దేశించుకున్నారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్రాన్ని క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ), ప్యూర్ (పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ), రేర్ (రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ) అనే మూడు ప్రత్యేక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయనున్నారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌కు సోనియా గాంధీ సందేశం పంపుతూ, తెలంగాణను 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఈ సదస్సు ఒక పెద్ద ముందడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

## సిడ్నీలోని బోండి బీచ్‌లో కాల్పుల ఘటన.. నిందితుడిది హైదరాబాదే



హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఉన్న ప్రసిద్ధ బోండీ బీచ్ వద్ద జరిగిన ఘోర ఉగ్రదాడి ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ దాడికి పాల్పడిన వారిలో ఒకరు హైదరాబాద్‌కు చెందిన సాజిద్ అక్రమ్ అని తేలడంతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ ఉగ్రదాడిలో ఇప్పటివరకు 16 మంది మరణించగా, 40 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నిందితుడి పూర్తి వివరాలను వెల్లడించారు.

50 ఏళ్ల సాజిద్ అక్రమ్ పక్కా హైదరాబాద్ నివాసి. ఇక్కడ అతనికి ఉన్న సంబంధాలను పోలీసులు లోతుగా విచారించారు. సాజిద్ హైదరాబాద్‌లోనే తన బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. 1998 నవంబర్‌లో పైచదువుల నిమిత్తం విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియాకు వలస వెళ్లాడు. సాజిద్ తండ్రి గతంలో రక్షణ రంగంలో పనిచేశారు. ఇతని సోదరుడు షాహిద్ ప్రస్తుతం పాతబస్తీలో వైద్యుడిగా పనిచేస్తున్నారు.

ఆస్ట్రేలియాలో ఒక యూరోపియన్ యువతిని వివాహం చేసుకున్న సాజిద్‌కు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతని పిల్లలు ఆస్ట్రేలియా పౌరులే

2 లో

# 30 వేల కోట్ల రుణానికి సహకరించండి



- తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి చేయూతనివ్వండి
- రుణానికి ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వండి
- హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయండి
- మరిన్ని నవోదయాలను ఏర్పాటు చేయండి
- కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌లకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో

2 లో

# తుది పంచాయతీ నేడే!




న్యూస్ నెట్‌వర్క్/డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. బుధవారంతో ఎన్నికల ప్రక్రియ దాదాపు ముగిసిపోనుంది. 182 మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, ఆ ప్రక్రియ ముగియగానే ఫలితాలను ప్రకటించారు. ఈ విడతలో 3,752 సర్పంచ్ స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు, 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. మొత్తం 36,483 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 53,06,401 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయమే పోలింగ్ ప్రారంభం అవుతుండటంతో.. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రానికే ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది. రాత్రికల్లా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అన్నిచోట్లా తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

2 లో

## పోలీసుల అదుపులో మావోయిస్టు అధినేత?

ఆదిలాబాద్, డిసెంబర్16 (నమస్తే హైదరాబాద్) : మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈరోజు (మంగళవారం) ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో 15 మంది మావోయిస్టులు పోలీసుల కు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం.అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కా రావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టు బడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.




## రోడ్డుపై లారీ డ్రైవర్ల ఘర్షణ..

నిజామాబాద్, డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని దేవీతండా సమీపంలో జాతీయ రహదారి 44 పక్కన ఉన్న పెట్రోల్ బంక్ వద్ద దారుణ ఘటన చోటుచేసుకుంది. లారీ డ్రైవర్ల

2 లో

## ఐబొమ్మ రవికి కోర్టు షాక్.. 12 రోజుల పోలీస్ కస్టడీ..




హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : తెలుగు సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించేలా, కొత్త చిత్రాలు విడుదలైన వెంటనే ఐబొమ్మ వంటి 17 వెబ్‌సైట్స్ ద్వారా కోట్లు సంపాదించిన బోడపాటి రవి అలియాస్ ఐబొమ్మ రవి కి కోర్టు షాక్ ఇచ్చింది. ప్రస్తుతం రవి పోలీస్ కస్టడీ లో ఉన్నాడు. ఈ మధ్య ఆయన

2 లో

## తెలంగాణ వాసులకు కేంద్రం గుడ్‌న్యూస్..



డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంలో రాష్ట్రంలో మరో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అధ్యక్షతన ఈఎస్ఐసీ ప్రధాన కార్యాలయంలో ఇటీవల జరిగిన 197వ సమావేశంలో, శంషాబాద్‌లో 100 పడకల ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణం కోసం రూ. 16.125 కోట్ల విలువైన భూసేకరణకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియాకు ధన్యవాదాలు తెలిపారు.

రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, పెద్ద గోల్కొండ గ్రామంలోని రైకుంట గ్రామంలో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టనున్నారు. అయితే ప్రస్తుతం, రంగారెడ్డి జిల్లా పరిధిలో 1.32 లక్షల మందికి పైగా ఈఎస్ఐ బీమా ఉన్న కార్మికులు ఉన్నారు. శంషాబాద్ విమానాశ్రయం,

2 లో

# సిడ్నీలోని బోండి బీచ్‌లో కాల్పుల ఘటన.. నిందితుడిది హైదరాబాదే

అయినప్పటికీ.. సాజిద్ మాత్రం ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తుండటం గమనార్హం.

**బోండీ బీచ్ దాడిలో ఏం జరిగింది..?**

ఆదివారం యూదులు జరుపుకునే పవిత్రమైన హనుక్కా వేడుకల లక్ష్యంగా ఈ దాడి జరిగింది. బీచ్ కార్యక్రమంలో ఉన్న ప్రజలపై సాజిద్ , అతని కుమారుడు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసుల పరిస్థితి కూడా విషమంగా ఉంది. ఆస్ట్రేలియా పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో సాజిద్ అక్రమ్ హతమవ్వగా.. అతని కుమారుడిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో సాజిద్‌పై ఎలాంటి నేరారోపణలు లేవు. ఆస్ట్రేలియా వెళ్ళాకే అతను ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు పెంచుకున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణ పోలీసులు సాజిద్ గత 27 ఏళ్ల చరిత్రను తవ్వితీశారు. ఈ మూడు దశాబ్ద కాలంలో సాజిద్ కేవలం ఆరుసార్లు మాత్రమే ఇండియాకు వచ్చాడు. చివరిగా 2022లో హైదరాబాద్‌ను సందర్శించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. తన తండ్రి మరణించిన సమయంలో కూడా అతను స్వదేశానికి రాలేదు. హైదరాబాద్‌లో ఉంటున్న అతని కుటుంబ సభ్యులు సాజిద్ ఉగ్రవాద చర్యల గురించి తమకేమీ తెలియదని పోలీసులకు తెలిపారు. చాలా కాలంగా అతనితో సంబంధాలు తక్కువగానే ఉన్నట్లు చెప్పారు. సాజిద్‌కు సంబంధించి మరిన్ని అంతర్జాతీయ సంబంధాల గురించి తెలంగాణ డీజీపీ కార్యాలయం ఆస్ట్రేలియా అధికారులతో సమన్వయం చేసుకుంటోంది.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముఖ్య కారణం ఇదే..

ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వాటిని తాము సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటి వరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని ఆమె అన్నారు. గ్రామాలకు పూర్తిస్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదని బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో కొన్ని వేల ఇళ్లను ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారిందని విమర్శించారు. కొంతమంది నీచమైన రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఐబొమ్మ రవికి కోర్టు షాక్.. 12 రోజుల పోలీస్ కస్టడీ..

బేయిల్ కోసం పెట్టుకున్న అర్జీని కోర్టు తిరస్కరించింది. కాగా, ఈ పిటీషన్ పై నాంపల్లి కోర్టులో మంగళవారం మరోసారి విచారణ జరిగింది.

ఈ నేపథ్యంలో రవిని 12 రోజుల పాటు పోలీస్ కస్టడీకి తీసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఒక్కో కేసులో 3 రోజుల పాటు విచారించాలని తెలిపింది. ఈ లెక్కన ఐబొమ్మ రవిపై నాలుగు కేసులు ఉండగా.. మొత్తం 12 రోజుల పాటు విచారించనున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 18 నుంచి విచారణ మొదలుకానుంది. ఈ కస్టడీ ద్వారా పోలీసులు ఐబొమ్మ రవికి సంబంధించిన వెబ్‌సైట్ కార్యాకలాపాలను పూర్తిగా ఛేదించి, పైరసీ నెట్‌వర్క్ ని పూర్తిగా క్లోజ్ చేసే పనిలో ఉన్నారు.

ఈ రోజు (మంగళవారం) నాంపల్లి కోర్టులో కొనసాగిన విచారణలో రవి తరుపు లాయర్ శ్రీనాథ్ తమ వాదనలు వినిపించారు. రవిని రెండు సార్లు కస్టడీకి తీసుకున్నారని.. అతడిని ఇబ్బందులు పెడుతున్నారని కోర్టుకు తెలిపారు. మరోవైపు అతనికి బెయిల్ మంజూరు చేస్తే కేసును పక్కదారి పట్టించే అవకాశం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు అంటున్నారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడని.. ఐబొమ్మ రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నవంబర్ 14 అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ వాసులకు కేంద్రం గుడ్‌న్యూస్..

దాని పరిసర ప్రాంతాలలో, అలాగే రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న భారీ పారిశ్రామికీకరణకు అనుగుణంగా, రాబోయే రోజుల్లో ఇక్కడి కార్మికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే శంషాబాద్ ప్రాంతంలో ఈ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని కేంద్ర నిర్ణయించింది, దీని వల్ల కార్మికులు, వారి కుటుంబాలు తమ నివాస స్థలాలకు సమీపంలోనే అవసరమైన వైద్య సేవలను పొందే అవకాశం లభిస్తుంది.ఇక హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో ఉన్న ఈఎస్ఐసీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇప్పటికే ఈఎస్ఐ బీమా ఉన్న కార్మికులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తోంది. ఇది కాకుండా, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈఎస్ఐ ఆసుపత్రులు నాచారం, రామచంద్రాపురం, సిర్పూర్ కాగజ్‌నగర్, వరంగల్ ప్రాంతాలలో కార్మికులకు వైద్య సేవలను అందిస్తున్నాయి. ఇక ఇప్పుడు శంషాబాద్‌లో ఏర్పాటు చేయనున్న 100 పడకల ఈఎస్ఐసీ ఆసుపత్రిని కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే నిర్మిస్తుంది. కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలోనే కార్మికులకు విలువైన వైద్య సేవలను అందిస్తుంది.

# 30 వేల కోట్ల రుణానికిసహకరించండి

విద్యారంగం సమగ్రాభివృద్ధికి రూ.30 వేల కోట్లు వెచ్చిస్తున్నామని, ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీసీ)ను ఏర్పాటు చేయదలిచామని చెప్పారు. తద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. విద్యారంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మానవ వనరుల అభివృద్ధి కోసం పెడుతున్న పెట్టుబడిగా భావించాలన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంగళవారం పార్లమెంట్‌లో కేంద్రమంత్రితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణవ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల (వైఐఐఆర్ఎస్) ప్రాధాన్యాన్ని ఆమెకు వివరించారు. 5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో స్కూల్‌లో 2,560 మంది చొప్పున మొత్తంగా 105 పాఠశాలల్లో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యా హబ్‌లుగా ఉండడంతో.. పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. అత్యాధునిక వసతులు, లేబొరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయం అవుతుందన్నారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. కాగా, రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుతో తెలంగాణలో విద్యారంగం అభివృద్ధిపై సీఎం రేవంత్ చూపుతున్న చొరవను కేంద్రమంత్రి ప్రశంసించారు. రెసిడెన్షియల్ స్కూళ్ల మోడల్ బాగుందని, ఎస్‌పీసీకి సంబంధించిన వివరాలు అందజేయాలని అన్నారు.హైదరాబాద్‌కు ఐఐఎం ఇవ్వండి..హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో కేంద్రమంత్రిని కలిసి టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని తెలిపారు. తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని, ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతుల మంజూరు, వసతుల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర ఉందని వివరించారు. ?తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా మరో 9 కేంద్రీయ, 16 జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ విద్యాలయాలు అవసరమని చెప్పారు. విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, సురేశ్ షెట్కార్, ఏపీ జితేందర్‌రెడ్డి ఉన్నారు.

# తుది పంచాయతీ నేడే!

భారీగా మద్యం, డబ్బు పంపకాలు.. పోలింగ్‌కు ముందు రోజు కావడంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు మంగళవారమే భారీగా పంపకాలు చేపట్టారు. డబ్బుతోపాటు చీరలు, మద్యం, మాంసం పంపిణీ చేయడం కనిపించింది. జనరల్ స్థానాలతోపాటు రిజర్వుడ్ పంచాయతీల్లోనూ ఈసారి భారీగా పంపకాలు జరిగాయని స్థానికులు తెలిపారు. చాలా చోట్ల ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.2వేలు ఇస్తుంటే.. పోటీ ఎక్కువగా ఉన్న చోట్ల రూ.5వేలు ఇస్తున్నట్టు చెప్పారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని రెండు గ్రామాల్లో ఓటు రేటు రూ.5 వేలు దాటిపోయిందని స్థానికులు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో వెయ్యిలోపు ఓట్లున్న మూడు పంచాయతీల్లో ఒక్కో అభ్యర్థి రూ.50లక్షల వరకు ఖర్చు చేశారని స్థానికులు చెబుతున్నారు. ఈ మూడు చోట్ల అధికార కాంగ్రెస్ మద్దతుదారుతోపాటు రెబెల్ అభ్యర్థులు బరిలో ఉన్నారని అంటున్నారు. ఇక నల్లగొండ జల్లా దేవరకొండ డివిజన్‌లోని ఓ గిరిజన తండా పంచాయతీలో పోటీ ఎక్కువగా ఉందని.. దీనితో ఓ అభ్యర్థి 60 ఓట్లున్న ఒక వర్గం వారి కులదైవం గుడి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇచ్చారని స్థానికులు తెలిపారు. మరో అభ్యర్థి కూడా ఓటుకు రూ.5 వేల వరకు పంచుతున్నారని వెల్లడించారు. ఇక జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన కొండమల్లేపల్లిలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు విపరీతమైన పోటీ నెలకొంది. దీనితో పోటాపోటీగా సర్పంచ్ అభ్యర్థులు ఓటుకు రూ.5 వేల వరకు, వార్డు అభ్యర్థులు రూ.4 వేల వరకు పంచారని స్థానికులు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఓ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి వెండి కానుకలు పంచారని పేర్కొన్నారు.ఈ టెంటే పోలింగ్ కేంద్రం.. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలోని కొత్తపల్లి తండా పంచాయతీలో టెంట్లతో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం ఇది. ఈ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో రెండే గదులు ఉన్నాయి. అవి సరిపోయే పరిస్థితి లేక ఇలా టెంట్లు ఏర్పాటు చేశారు. ఈ పంచాయతీలో 877 మంది ఓటర్లు ఉన్నారు.

# రోడ్డుపై లారీ డ్రైవర్ల ఘర్షణ..

మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు దుండగులు కాల్పులు జరిపి, మహమ్మద్ సల్మాన్ (48) అనే డ్రైవర్‌ను హతమార్చారు.తాజా సమాచారం ప్రకారం, సల్మాన్ తన లారీని పెట్రోల్ బంక్ వద్ద నిలిపి ఉంచిన సమయంలో మరో లారీలో వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతనిపై దాడి చేశారు. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్ర గాయాలపాలైన సల్మాన్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతడు మృతి చెందాడు. దుండగులు తమ లారీని చంద్రాయన్‌పల్లి వరకు తీసుకెళ్లి అక్కడ వదిలివేసినట్టు సమాచారం. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దుండగులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు జరుపుతున్నారు. లారీ డ్రైవర్ల మధ్య ఘర్షణ ఇంత అనర్థానికి దారితీయడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ కాలనీలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు




**నమస్తే హైదేరాబద్,శేరిలింగంపల్లి** : శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ రెసిడెంట్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.


లోక రక్షకుడైన యేసుక్రీస్తు జననాన్ని గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో బైబిల్ వాక్యాల పఠనం చేశారు. రెవరెండ్ డి. శాంసన్ పాస్టర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు మతాలకు అతీతమని, శాంతి, ప్రేమ, ఐక్యతతో జీవించాలన్న సందేశమే క్రిస్మస్ సారమని తెలిపారు.అనంతరం గుల్మోహర్ కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం మాట్లాడుతూ పొరుగువారిని ప్రేమించాలని క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.పండుగ అనేది కేవలం వేడుకలకే పరిమితం కాదని చాటి చెబుతూ కాలనీలో పనిచేస్తున్న సుమారు 80 మంది సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు, మా లీలు, వాటర్ వర్కర్లకు వస్త్రదానం చేసి మానవీయతను చాటుకున్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ ఆనంద్ కుమార్, ప్రభాకర్ చారి, కుమార్, రాజు, రవి బాబు, విక్టోరియా రాణి, షకీల్, గంగిశెట్టి రోసెలైన్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం....



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలోపేతం కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.మంగళవారం కొండాపూర్ మసీదు బండలోని బీజేపీ కార్యాలయంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు, బోగస్ ఓట్ల తొలగింపు, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ లోపు డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి బూత్ అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనుల్లో జరిగిన నిర్లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులను బీజేపీలోకి ఆహ్వానిస్తూ చేరికలను ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న అన్య బాలకృష్ణ



**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్ ):** శ్రీనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లమల్ల యాదయ్య నివాసంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ, న్యూ భారత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్, న్యూ భారత్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ కప్పరి ఎల్లేష్ కుమార్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# బుర్ర మహేందర్ కన్నె స్వామి ఆధ్వర్యంలో బ్లాంకెట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేత సర్వ బాబు యాదవ్





**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** నాగేష్ గుప్త గురుస్వామి, నారాయణ గురు స్వామి ఆధ్వర్యంలో సత్య నారాయణ స్వామి టెంపుల్ నుంచి శబరిమల యాత్రకు బయలుదేరిన కన్నె స్వాములకు హరివరాసనం సన్నిధిలో కన్నె స్వామి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బ్లాంకెట్లను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు సర్వ బాబు యాదవ్ అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వామి టెంపుల్ పూజారి శ్రీకేష్ నంబూరి గురుస్వామి, విశ్వనాథ్ గురుస్వామి, నీలాచలం గురుస్వామి, వెంకటరావు గురు స్వాములను ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ రాష్ట్రంలో మాల జాతి అంతరించిపోకుండా చూడాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి చేసిన రాష్ట్ర మాల సంఘాల జేఏసీ



**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం తీసుకొని వచ్చి. ఎస్సీలలోని 59 కులాలు ఉండగా 58 కులాలకు పూర్తిగా అన్యాయం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెంటనే అన్ని కులాలకు సమన్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చేస్తున్న ధర్మ పోరాటానికి పూర్తిగా మద్దతు తెలిపాలని తెలంగాణ రాష్ట్రంలో మాల జాతి అంతరించిపోకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను మాల విద్యార్థులకు మాల నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ అసెంబ్లీలో మా తరఫున పోరాడాలని. మాల సంఘాల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్ గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేరాబాలకిషన్ (బాలన్న ) ఉప్పల్ నియోజకవర్గం మాల సంఘాల జేఏసీ నాయకులు మాస శేఖర్, బత్తుల రమేష్, బత్తుల దిలీప్, అలక నరసింహారావు, సఖి గంగాధర్ రావు, మాల సంఘాల ఉప్పల్ నియోజకవర్గం నాయకులు ఎం. శేఖర్, పి ప్రసాద్ రావు, ఎం శ్రీనివాస్, ఎం. రఘువరన్, ఏ వీర, ఎన్ రాంబాబు, బి అర్జున్, కే. రాములు, డి పురుషోత్తం లు పాల్గొన్నారు.

# రూ.54 లక్షల వ్యయంతో బుడగ జంగాల స్మశాన వాటికలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** నాచారం బుడగ జంగాల స్మశాన వాటికలో 54 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్మశానవాటికలో నిర్మించిన స్థానాల గదులను, బర్నింగ్ ప్లాట్ఫారం, వెయిటింగ్ హాల్ లను పర్యవేక్షించడం జరిగింది.

స్మశానవాటికలో చిందరవందలుగా పిచ్చి మొక్కలు ఉన్నాయని వాటిని కూడా తొలగించి స్మశాన వాటికలో పాములు రాకుండా చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన కరెంటు స్తంభాలకు వీలైనంత త్వరలో వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. స్మశాన వాటిక అభివృద్ధిపై బుడగ జంగాల పెద్దలు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. మొత్తం నియోజకవర్గంలోనే బుడగ జంగాల కంటూ ప్రత్యేక స్మశాన వాటిక ఏర్పాటు కావడం కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి చెందడం సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి. ఈ. బాలకృష్ణ ఏ.ఈ. వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, లడ్డు, శివ, నరసింహ, అంజయ్య, కృష్ణయ్య, రాము, శంకర్ , కృష్ణ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించిన డిసిపి రాజ మహేంద్ర నాయక్.





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**దేవరుప్పుల మండలపరిధిలోని దేవరుప్పుల, కడవెండి. చిన్న మడూర్, నీర్మాల, ధర్మాపురం,మాధాపురం, కోలుకొండ గ్రామాలలో పోలీస్ బలగాలతో డిసిపి రాజమహేంద్ర నాయక్ సమన్వయంగా ఫ్లాగ్ మార్చ్‌ను విస్తృతంగా నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడానికి ప్రధాన ఉద్దేశ్యం శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించడం,ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం,అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం. మండలంలోని ప్రధాన రహదారులు,అంతర్గత వీధులు,సున్నిత ప్రాంతాలు,ప్రజలు గుమికూడే ప్రాంతాలు అన్నింటినీ కవర్ చేస్తూ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా డిసిపి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ. శాంతియుతంగా ఉండాలని,చట్టాన్ని గౌరవించాలని,ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు,సోషల్ మీడియా దుర్వినియోగం చేయవద్దని,అనుమతులు లేకుండా సభలు,ర్యాలీలు నిర్వహించవద్దని,చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని,స్పష్టంగా అవగాహన కల్పించారు. పోలీస్ అధికారులు,ఎస్ఐలు,సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పాల్గొని నిరంతర నిఘా కొనసాగించారు.

# ఉప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలించవద్దు:


## మంత్రికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి



**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):**ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కి తరలించవద్దని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలిస్తే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని మంత్రికి వివరించారు. అలాగే కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రి ని ఎమ్మెల్యే కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ , బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న బొజ్జ శివయ్య కుమారులు

## ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం మృతుల కుటుంబాలను పరామర్శించిన బొజ్జ సమ్మయ్య యాదవ్ ,రాజు యాదవ్, మల్లికార్జున యాదవ్





**వేలేర్ నవంబర్ 16 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా వేలేర్ మండలం మల్లికుదుర్ల గ్రామంలో ఇటీవల మరణించిన కుంట సొక్కమ్మ సోమక్క మరియు బట్టు సునీల్ మరణం చెందడం జరిగినది ఆ కుటుంబాల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారికి ఒక్కొక్కరికి రూ 5000/- రూపాయలు అందజేసి వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచు లు గోదల రాజిరెడ్డి ,నార్లగిరి రామలింగం ,మాజీ ఎంపీపీ బొజ్జ రవీందర్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెల శ్రీకాంత్ యాదవ్ ఉప సర్పంచ్ కత్తి దయాకర్ వార్డు మెంబెర్స్ మారుపాక రవి భగవాన్ కుంట స్వప్న సారంపల్లి రజినీ నార్లగిరి శ్రీనివాస్. కుంట రాజు , సుమన్ రెడ్డి బొజ్జ ప్రవీణ్ , అశోక్ , రజినీకాంత్, రాజు, శ్రీకాంత్ ,రాజేష్ , కుంట రాజు, కత్తి మధు కృష్ణ, అనిల్, రమేష్ ,మధు గౌడ్ , కోటి,రవి ,స్వామి ,కనకరాజు, రాము, అశోక్,బట్టు అంజయ్య తదితరులు వెళ్లి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి



**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి , కిషన్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని దానికి తగిన విధంగా పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారిందని, త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంది మా ముగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో పనిచేస్తున్న నాయకులకు కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని అందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

# ఢిల్లీలో ఇక 'ఆక్స్ లే' వాటర్ అమ్మకాలు






**ఘట్కేసర్ డిసెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** ఢిల్లీ-హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన ఆక్స్ లే ఫ్యూరిఫైడ్ వాటర్ కంపెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మకాలను ప్రారంభించబోతుంది. సుమారు 13 సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో "అక్స్ లే" తన అమ్మకాలను చేస్తుంది. ఇక తాజాగా ఢిల్లీలో కూడా ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారు అయ్యే "అక్స్ లే" వాటర్ బాటిల్స్ ను విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు, ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ ల మధ్య మంగళవారం ఢిల్లీలో జరిగింది. దీనితో తెలంగాణలో అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్థ 'అక్స్ లే' వాటర్ ఇక నుంచి ఢిల్లీ నగర వీధుల్లో కూడా ప్రజలు అందుబాటులో ఉండనుందని 'అక్స్ లే' కంపెనీ ఎం.డి ఎన్.వి రావు తెలిపారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి రావు ఢిల్లీకి వెళ్లి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు.

# కన్నులపండగ గా భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ



**నమస్తే హైదరాబాద్ :** కన్నులపండగ గా భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ పెద్దపాలపర్రు గ్రామంలో గోపాల శాస్త్రి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాల దారులైన గన్నమనేని పవన్ కుమార్,తిరువీధుల భానుప్రకాష్ లు అయ్యప్పస్వామి మండల దీక్ష తీసుకొని ఎంతో వైభవోపేతంగా తోటి అయ్యప్ప స్వామి మాలాధారులందరిని ఆహ్వానించి అరటి దొప్పలతో అయ్యప్ప స్వామీ మండపాన్ని, పద్దెనిమిది మెట్లుని,అరటి బొందెతో ధ్వజ స్తంబాన్ని నిర్మించి భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామీ పడిపూజ కార్యక్రమం లో పంచామృతాలు,పండ్ల రసాలు,కొబ్బరినీరు, పసుపు,కుంకుమ, గంధం,వీభూది ,పన్నీరు,సుగంధ ద్రవ్యాలు తో కూడిన అభిషేకాలు నిర్వహించి,అయ్యప్ప స్వామీ వారికి ప్రీతి పాత్రమైన పేట తుళ్ళి కార్యక్రమం నిర్వహించి అట,పాటలతోనూ, స్వామీ వారి భక్తి పాటలని భక్తి శ్రద్దలతో నిర్వహించి,మంగళ వాయిద్యాల నడుమ అయ్యప్ప మాల దారులైన గన్నమనేని పవన్ కుమార్,తిరువీదుల భాను ప్రకాష్ లు చేత ఏర్పాటు చేయించబడిన బిక్షలని నివేదనను భక్తి పూర్వకంగా సమర్పించి అయ్యప్పస్వామికి హారతులు సమర్పించి తీర్ధ,ప్రసాదాలు, బిక్ష ప్రసాదాలని వందమంది పైచిలుకు అయ్యప్ప స్వాములు,రెండు వందల మంది గ్రామస్తులు స్వీకరించారు అనంతరం అయ్యప్పస్వామి వారి అసిస్సులు పడిపూజలో పాల్గొన్న స్వాములకు, పెద్దపాలపర్రు గ్రామానికి,గ్రామస్తులుకి,ఉండాలనిగురుస్వామీ గోపాల శాస్త్రి స్వామీ వేదమంత్రాలతో ఆశీర్వాదించారు

# పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలోచక్కటి ఏర్పాట్లు అధికారులను అభినందించిన.ఎలక్షన్ అబ్సర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్**





**( దేవరుప్పుల నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల గ్రామ పంచాయితీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

నేడు గ్రామ పంచాయితీ మూడవ విడత ఎన్నికల సందర్భంగా. దేవరుప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎలక్షన్ అబ్సర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు.

ఈ సందర్భంగా. మాట్లాడుతూ.

ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలన్నారు.

ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు.

పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక... రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరించాలన్నారు.

పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు.

ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని రేపు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ఎలక్షన్ అబ్సర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధికారులను అభినందించారు

ఈ కార్యక్రమం లో. డీసీపీ రాజ మహేంద్ర నాయక్,

ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్‌గా మొదలైన తన తండ్రి ప్రస్థానమే తనకు స్ఫూర్తి అని వెల్లడి



**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం ప్రజల మానప్రాణాల సంరక్షణకు, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కొత్తగా ఎంపికైన 6,100 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు పవన్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి తరతమ భేదాలకు తావుండదని, కొత్త కానిస్టేబుళ్లు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పవన్ తన తండ్రిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. "నా తండ్రి కూడా కానిస్టేబుల్‌గానే ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పనిలో నిబద్ధత, ఎదగాలన్న బలమైన కాంక్షతో ప్రమోషన్లు పొంది ఏఎస్ఐ స్థాయికి చేరుకున్నారు. ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మాకు జీవితాన్నిచ్చారు, చదివించారు. ఆయన విలువలతో కూడిన ప్రస్థానమే మాకు స్ఫూర్తి. మీలా ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభమైన మా నాన్నగారు ఇచ్చిన స్ఫూర్తే నన్ను ఈరోజు మీ ముందు నిలబెట్టింది" అని తెలిపారు. కానిస్టేబుళ్లే పోలీస్ శాఖకు మూల స్తంభాలని, వారి ధైర్యమే శాఖకు జీవమని కొనియాడారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి శాంతిభద్రతలతోనే ముడిపడి ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. "ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తమ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి పటిష్ఠమైన శాంతిభద్రతలే కారణమని చెప్పారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చెప్పేది కూడా ఇదే. శాంతిభద్రతలు కల్పించడంలో మీరే కీలక పాత్ర పోషించాలి" అని సూచించారు. పోలీసులు ధరించే ఖాకీ చొక్కా సమాజానికి రక్షణ కవచం లాంటిదని, దాని గౌరవాన్ని కాపాడాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని పవన్ విమర్శించారు. క్రికెట్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ వంటివి గ్రామ స్థాయికి చేరాయని, సైబర్ మోసాలు పెరిగిపోయి అమాయకులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటిత నేరాల నియంత్రణపై కొత్త కానిస్టేబుళ్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని తీవ్రవాద జాడలు కూడా బయటపడుతున్నాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయపరమైన చిక్కులు వస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, దీనివల్ల అర్హత సాధించిన అభ్యర్థులు మూడేళ్ల విలువైన సమయాన్ని కోల్పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, హోంమంత్రి వంగలపూడి అనిత పట్టుదలతో న్యాయపరమైన అడ్డంకులను తొలగించి, నియామక ప్రక్రియను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. "మీరు ప్రజలకు అండగా ఉండండి, మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. ఈసారి ఎంపికైన వారిలో 4051 మంది ఉన్నత విద్యావంతులు, 810 మంది సాంకేతిక కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించాలని సూచించారు. ఎంపికైన 5,757 మందిలో 1,062 మంది మహిళలు ఉండటం సంతోషకరమని అన్నారు. ఈ నెల 22 నుంచి వీరికి 9 నెలల పాటు కఠిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

# జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన దేవునూర్ నూతన సర్పంచ్ హింగే రవి





**ధర్మసాగర్ నవంబర్ 16 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో ఇటీవలే రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన హింగే రవీందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఏడు ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన తర్వాత మర్యాదపూర్వకంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని కలవడం జరిగింది అనంతరం హింగే రవీందర్ మాట్లాడుతూ దేవనూరు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి నూతన సర్పంచ్ హింగే రవీందర్ నీ శాలువాతో అభినందించారు మీకు ఎలాంటి మద్దతు కావాలన్నా మా వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు అలాగే ఉప సర్పంచ్ రాంపాక రాజు ఈ అవకాశాన్నిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవనూరు ముఖ్య నాయకులు మరియు వార్డు మెంబర్లు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న బి ఆర్ఎస్ నేత నిరంజన చారి





**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు భాషా పల్లి నిరంజన చారి జన్మదినం సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిరంజన చారిని ఘనంగా సత్కరించి స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరంజన్ ఆచారి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, జెట్ట కిషోర్, కడిగే శేఖర్, అలెగ్జాండర్. రామ్ రెడ్డి, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్. బందారం రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీ విధానంపై కేంద్రమంత్రిని వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించారని ఆరోపణ

**నమస్తే హైదరాబాద్ :**వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు న్యాయస్థానాల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు హాజరుకాకపోవడమే దీనికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన చంద్రబాబు, పలు రాజకీయ, పార్టీ అంశాలపై స్పందించారు. తిరుమల పరకామణి చోరీ కేసును సాధారణ దొంగతనంగా చూడటాన్ని హైకోర్టు తప్పుపట్టిందని గుర్తుచేశారు. ఇది భక్తుల మనోభావాలతో ముడిపడిన తీవ్రమైన విషయమన్నారు. అలాగే, పీపీపీ విధానంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని, అయితే ఆమె గట్టిగా స్పందించడంతో వారు వెనక్కి తగ్గారని తెలిపారు. పీపీపీ విధానం ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైందని, దీనివల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఇదే సమయంలో పార్టీ సంస్థాగత అంశాలపైనా చంద్రబాబు దృష్టి సారించారు. టీడీపీ జిల్లా కమిటీల అధ్యక్ష పదవుల నియామకంపై త్రిసభ్య కమిటీలతో చర్చలు జరిపినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం ఉన్నందున, పార్టీలో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రస్తుతమున్న 28.4 శాతం నుంచి 30 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు

# రేవంతన్న సర్కార్ అండతో,పరమేశన్న చొరవతో మల్లాపూర్ అభివృద్ధికి మరింత కృషి : నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ లోని శ్రీ అంబేద్కర్ విగ్రహం నుండి భవాని నగర్ కమాన్ వరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో సుమారు 52 లక్షల రూపాయలతో మంజురై సిసి రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మీద ఉన్న కృతజ్ఞత భావంతో మంగళవారం స్థానికులు రేవంతన్న చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఓల్డ్ మల్లాపూర్,భవని నగర్ కాలనీ,పఠాన్ బస్తి పరిసర ప్రాంత ప్రజలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.జి.సుదర్శన్ ,దంతూరి రాజు ,కప్పర సాయిగౌడ్ ,తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,కోయలకొండ రాజేష్ ,కోయగూర బాలరాజ్ ,ప్రభాకర్ రెడ్డి ,సురేష్ గౌడ్ , ఎస్. వి.కిట్టు ,ఫసుద్దిన్ ,జానీ భాయ్ ,పర్వతాలు ,వి.శ్రీనివాస్ ,మహేష్ నాయక్ ,రుపేందర్ రెడ్డి ,ఫిరోజ్ ,రవి ,యాది ,జయంత్ గౌడ్ ,వంగవీటి రింకు ,వినేష్ యాదవ్ ,వంశీ ,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జమీలా బేగం ,నిర్మల రెడ్డి ,శైలజ గౌడ్ ,ఇష్రాత్ భానో ,ఇంతియాజ్ ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ కుక్కలకు ఏమైంది..?



**నమస్తే హైదరాబాద్ :** పెదవేగి, డిసెంబరు 16 పలు ప్రాంతాల్లో చర్మ సంబంధ వ్యాధులతో కుక్కలు విలవిల్లాడుతున్నా యి. శరీరమంతా మచ్చలతో, దురదతో కూడిన బాధను అనుభవిస్తూ, విలవిల్లాడుతున్నాయి. ఒక ఒకదాని నుంచి మరొక దానికి ఈ చర్మ వ్యాధి వ్యాపిస్తుండడంతో వాటి మనుగడకే ప్రమాదకరంగా మారుతోంది. వ్యాధి సోకిన కుక్కలు బహిరంగంగా తిరుగుతుండడంతో ఆ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మాంసం దుకాణాల వద్ద కోడి వ్యర్థాల ను ఇవి తినడం వల్లే చర్మ వ్యాధికి కారణమని కొవ్వలి పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.హరికృష్ణ తెలిపారు. కోళ్ల పెరుగుదలకు రైతులు యాంటీబయాటిక్స్, ఇతర మందు లను అధికంగా వినియోగిస్తున్నారు. వాటికి సంబంధిం చిన అవశేషాలు కోళ్ల పేగుల్లో ఎక్కువ శాతం నిల్వ ఉంది. కుక్కలు ఆ పేగులు, ఇతర వ్యర్థాలను తినడం కారణంగా చర్మవ్యాధి (అలెర్జిక్) బారిన పడుతున్నాయి. గాలి ద్వారా మనుషులకు సోకే ప్రమాదం కూడా లేకపోలేదు. జాగ్రత్తగా ఉండడం తప్ప మరో మార్గం లేదు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్





**ఉప్పల్, డిసెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ మార్కండేయ స్వామి టెంపుల్ లో కాంతారావు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 60 మంది అయ్యప్ప స్వాములకు టవల్స్ అందజేయడం జరిగింది. మతసామరస్యానికి మహమ్మద్ రఫీక్ ప్రతికగా నిలుస్తూ గాంధీనగర్ ఫంక్షన్ హాల్ లో సుమారు 600 మంది అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు, ఇటీవల శబరిమలై కి వెళ్లిన అయ్యప్ప స్వాములకు కావాల్సిన ఏర్పాట్లను సొంత డబ్బులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ స్వామి, వాసు స్వామి, పోలినేడు స్వామి, బాల్ రాజ్ స్వామి, గంగపుత్ర భాస్కర్ , పైల ఆదినారాయణ గౌడ్, గాయత్రి గౌడ్, జిమ్ సందీప్, మొహమ్మద్ నయీమ్, సూరి, స్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

# అత్తపై హత్యాయత్నం.. ప్రియుడితో పారిపోయిన వివాహిత



**నమస్తే హైదరాబాద్ :**కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో ఇటీవల షాకింగ్ ఘటన వెలుగు చూసింది. రాత్రి వేళ ఇంట్లో నిద్రిస్తున్న పార్వతి అనే వృద్ధురాలిని ఆమె కోడలు తన ప్రియుడితో కలిసి హత్య చేసేందుకు యత్నించింది. పార్వతి అపస్మారక స్థితికి చేరుకోగా చనిపోయిందనుకుని భావించిన కోడలు ఆ వ్యక్తితో కలిసి తన మూడేళ్ల బిడ్డను తీసుకుని వెళ్లిపోయింది. తన భర్త పెట్రోల్ బంకులో నైట్ డ్యూటీకి వెళ్లిన తర్వాత ఆమె ఈ నేరం చేసింది. నిందితులిద్దరి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


# అధ్యాపకుల సమస్యల వెంటనే పరిష్కరించండి





**నమస్తే హైదరాబాద్:** విజయవాడలోని విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహాసంఘ్ (ఏ బి ఆర్ ఎస్ ఎం) ప్రాంత అభ్యాస్ వర్గ లో రాష్ట్రములోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, ఇంజనీరింగ్ మరియు ఇంటర్మీడియట్ కళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొని ఆంధ్రప్రదేశ్ లోని ఉన్నత విద్యా రంగంలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పైన చర్చించి ప్రాంత అభ్యాస్ వర్గ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె .మధు మూర్తి కి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. విశ్వవిద్యాలయాల, డిగ్రీ కళాశాలలు మరియు ఉన్నత విద్యా సంస్థలలో అధ్యాపకులను వెంటనే నియమించడం, అధ్యాపకుల పదోన్నతుల కోసం కెరీర్ అడ్వాన్స్ స్కీమ్ నిర్వహించేలా విశ్వవిద్యాలయాలను ఆదేశించడం, వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్ల కు జీతాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 110 అమలు, ఇంజనీరింగ్ అడ్మిషన్లకు ముందే డిగ్రీ కళాశాల ప్రవేశాలు నిర్వహించడం, నూతన జాతీయ విద్యా విధానములో కొత్త పాఠ్యాంశాలను రూపొందించడంలో ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేయడం, ప్రతి నెల 1 వ తేదీన జీతాలు విడుదల చేయడానికి సరైన చర్యలు తీసుకోవడం, మంచి మౌలిక సదుపాయాలు మరియు భవనాలను పొందడానికి కొత్తగా స్థాపించబడిన విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధులను విడుదల చేయడం, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న విశ్వవిద్యాలయాలకు శాశ్వత వైస్ ఛాన్సలర్ల ను నియమించడం వంటి సమస్యలను ఈ విజ్ఞాపన పత్రంలో పొందుపరచడం జరిగింది . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలు మరియు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బి ఆర్ ఎస్ ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి శ్రీ గుంత లక్ష్మణ్ జి, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై.వి. రామి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డి ఎస్ వి ఎస్ బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి రాజశేఖర్, డాక్టర్ కాశి బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,డిగ్రీ కళాశాలల విభాగం, ప్రొఫెసర్ ముప్పాల లక్ష్మణ్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇంజనీరింగ్ కళాశాలల విభాగం, శ్రీ శరత్, రాష్ట్ర అధ్యక్షుడు ఇంటర్మీడియట్ విభాగం, డాక్టర్ ఎం వి నర్సయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇంటర్మీడియట్ విభాగం మరియు వివిధ విశ్వవిద్యాలయాల డిగ్రీ, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ కళాశాలల్లో పనిచేస్తున్న దాదాపు 200 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# గుడివాడను ఖోఖో క్రీడకు కేరాఫ్ అడ్రస్ గా మార్చిన మడకా ప్రసాద్



**నమస్తే హైదరాబాద్):**ఆంధ్రప్రదేశ్ ఖోఖో అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మడకా ప్రసాద్ ఏలూరులో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మడకా ప్రసాద్ ఈ పేరు అంటేనే గుడివాడ నగరంలో తెలియని వారు ఉండరు వ్యాయామ ఉపాధ్యాయులుగా, కృష్ణాజిల్లా ఖోఖో సంఘ ప్రధాన కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ ఖోఖో సంఘం కోశాధికారిగా, ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మెంబెర్ గా, అంతర్జాతీయ ఖోఖో రిఫరీగా ఇలా అంచలంచెలుగా ఆయన ఎదిగి ఎంతోమంది వ్యాయము ఉపాధ్యాయులకు, క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారు. కృష్ణాజిల్లాలో ముఖ్యంగా గుడివాడలో ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులను వ్యాయామం నేర్పడమే కాకుండా, విద్యార్థులలో క్రమశిక్షణ, ఆరోగ్య స్పృహ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్ది ప్రయోజకుల్ని చేసి గుడివాడను ఖోఖో క్రీడకు కేరాఫ్ అడ్రస్ గా మార్చారు. ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ కొలువులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఖోఖో క్రీడకు, ఖోఖో క్రీడను నమ్ముకున్న విద్యార్థుల అభివృద్ధికి నిస్వార్థంగా చేస్తున్నటువంటి సేవలను గుర్తించి మడకా ప్రసాద్ ని ఆంధ్ర ప్రదేశ్ ఖోఖో సంఘ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన ప్రసాద్ కి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు , జాయింట్ సెక్రెటరీ రంగ ప్రసాద్ , గౌతమ్ స్కూల్ డైరెక్టర్ అవినాష్ ఖో-ఖో సంఘం జిల్లా సెక్రటరీ మద్దినేని సత్యప్రసాద్, జాతీయ ఖోఖో క్రీడాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ గోగులముడి, జాతీయ ఖోఖో క్రీడాకారుడు, పోలీస్ కానిస్టేబుల్ నట్ట సుధీర్, జాతీయ ఖోఖో క్రీడాకారుడు, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు ధనాల రాజకుమార్ అభినందనలు తెలియ చేసారు

# యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

**నమస్తే హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌తో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్, అమెరికా మధ్య దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. ఇరువురి మధ్య పరస్పర ఆసక్తి ఉన్న పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.ఈ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, ఆవిష్కరణలు, ప్రజల మధ్య సంబంధాల బలోపేతం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. "యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ను కలవడం ఆనందదాయకం. బలమైన వ్యాపార పర్యావరణ వ్యవస్థ, ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన చైతన్యవంతమైన తెలుగు డయాస్పొరా కారణంగా భారత్-అమెరికా సంబంధాల్లో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు.అమెరికా వ్యాపార సంస్థలకు, విద్యాసంస్థలకు ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ నమ్మకమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే భాగస్వామిగా కొనసాగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశం ఇరుపక్షాల మధ్య సంబంధాలను కొత్త పుంతలు తొక్కిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి దుర్గారావు కి ఘన సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని క్రీడాంశాలను ఎంతో చాకచక్యంగా, సమర్ధవంతంగా నిర్వహించటంలో ప్రముఖులైన ఎన్టీఆర్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి లావేటి దుర్గారావుని ఏకత్వా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఏకత్వ పాఠశాలలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మోడరన్ పంట తలాన్ ఎంపికలకు పరిశీలకులుగా విచ్చేసిన దుర్గారావుని పాఠశాల ఉప ప్రధాన ఉపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్, వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి పుష్పగుచ్ఛమిచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దుర్గారావు వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థిని ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను, విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్ది జాతికి అంకితం చేస్తున్న తీరుని విజయ్ కుమార్ ప్రశంసించారు. అలాగే భవిష్యత్తులో కూడా ఎస్జీఎఫ్ఐ కార్యదర్శిగా ఉత్తమ సేవలందిస్తూ క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఐశ్వర్య కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్రీడా సామాఖ్య పరిశీలకు నాంచరయ్య, స్విమ్మింగ్ శిక్షకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో ప్రతిభ చాటిన సెంటెన్స్ విద్యార్థుల ..



**నమస్తే హైదరాబాద్ :** అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో గుంటుపల్లి సెంటెన్స్ విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. గూగోల్ ఫ్లెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన మూడు దశల పోటీలలో విద్యార్థులు కేవలం 6 నిమిషాలలో 70 లెక్కలు చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బైజయంతి విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ పోటీలను గూగోల్ ఫ్లెక్స్ ప్రతినిధి మొనిక పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. సెంటెన్స్ పాఠశాలలో అబాకస్, వేదిక్ మ్యాథ్స్ బోధన టీచర్ షేక్ మహబూబ్ బి మాట్లాడుతూ నేటి స్పీడ్ యుగంలో తక్కువ సమయంలో ఎక్కువ లెక్కలు చేయడం అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ప్రత్యేకతని తెలిపారు. దీని ద్వారా విద్యార్థుల మెదడు మరింత చురుకుగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :** ,మండలంలోని తిమ్మారెడ్డిపాలెం, వాకమల్లాపురం గ్రామాల పరిధిలోని వరి పొలాలలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి సి హెచ్ దుర్గ మంగళవారం
నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో జింక్ ధాతు లోపం వల్ల కనిపించే లక్షణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన నియంత్రణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. జింక్ లోపం వల్ల ఆకులు రంగు మారడం, పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు వస్తాయని వివరించారు. జింక్ సల్ఫేట్ వాడకం, సరైన మోతాదులు, పిచికారీ విధానాలపై రైతులకు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండలంలోని తిమ్మారెడ్డి పాలెం ,లింగసముద్రం గ్రామాల రైతుల గ్రామ వ్యవసాయ సహాయకులు రేణుక , దీప పాల్గొన్నారు.

# నేడు చినపవనిలో గ్రామసభ

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని చిన పవని గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఎం కోటేశ్వరరావు తెలియజేశారు. ఒక నెల ఒక గ్రామం సందర్శన లో భాగంగా ఈ కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గ్రామంలోని రెవిన్యూ ఇతర సమస్యలను గ్రామసభలో తెలియజేసి సత్వర పరిష్కారం పొందాలని తెలియజేశారు.

# తండ్రికి తగ్గ తనయ అమరావతి బ్రాండ్ అంబాసిడర్







**నమస్తే హైదరాబాద్ :** తండ్రికి తగ్గ తనయ అమరావతి బ్రాండ్ అంబాసిడర్ ముదినేపల్లి మండలానికే గర్వ కారణంగా చిన్న నాటినుండే తల్లి లేక తండ్రి అలనా పాలన లో పెరుగుతూ ఉహ వచ్చిన నాటినుండి తోటి విద్యారిని,విద్యార్థుల లాగా తల్లి ప్రేమకు నోచుకోలేదనే భాదను తన మనస్సులోనే ఉంచుకొని తండ్రి ప్రేమానురాగాలతో పెరుగుతూ తన తండ్రి నే దైవం గా భావిస్తూ, పాఠశాల లోని తన తోటి విద్యార్థిని,విద్యార్థులకు అవసరమగు పుస్తకాలు,బలపాలు,పెన్సిల్స్ ని తన తండ్రి ఇస్తున్న డబ్బులుతొ కొనిపెడుతూ, పేదలకు సేవ చేయటం లోనే సంతృప్తి ఉందని భావించిన అంబుల వైష్ణవి, తాను చదువుతున్న పాఠశాల లో అవసరమగు సరియిన వసతులు లేకుండా ఉన్నాయని వాటికి ఆర్థిక సహాయం చేయాలని తన తండ్రి డాక్టర్ మనోజ్ ని కోరగా కూతురు పై మమకారం తో పాఠశాల ను దత్తత తీసుకొని పాఠశాల మరామత్తులు చేయించి అద్యాపకులు,తోటి విద్యార్థుల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించి, అందరి మన్ననలు పొందుతూ, నిరుపేద కుటుంబాలకు ఆపద వస్తే నేనున్నానంటూ తన తండ్రికి తెలియచేసి తను దాచుకుంటున్న ధనం ను విరాళాలు అందిస్తూ, తనకు,తన తండ్రికి మంచి గుర్తింపు,పేరును తీసుకువస్తూ గత 20 సంవత్సరాలుగా ముదినేపల్లి మండలంలో అందరి తలలో నాలుక గా మెసలుతూ, అందరి ఆప్యాయతలని పంచుకుంటూ రాష్ట్రాభి వృద్ధికి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి ముగ్దురాలై, సమైఖ్యాంధ్ర కోసం శాంతి యుత నిరాహార దీక్షలో పాల్గొని, చిన్న తనం లోనే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ మన్ననలని పొంది,తను, తన తండ్రి పేద వారికి చేస్తున్న ప్రజాసేవ గురించి తెలియ చేసినందుకు చంద్రన్న మన్ననలను పొందింది. ముదినేపల్లి లోని పేదరికం లో వున్న వారికి,పట్టేడన్నము పెట్టి ఆకలి తీర్చాలనే ఆలోచనతో నిరుపేదలకు బియ్యం,పచారి సరుకులని అందిస్తూ,మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలచి దహన సంస్కారాలకి, తగు ఆర్థిక సహాయం,పచారి సరుకులు ఇస్తూ సంతృప్తిని చెందుతూ,పేదరికంలో ఉంటూ వివిధ రకాలుగా అగ్నికి అహుతి ఐన గృహలు కి అన్న,వస్త్రాలు కల్పించి,గృహ మరామత్తుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ముదినేపల్లి లో తను చేస్తూన్న సహాయం గురించి తెలిసిన మండలం లోని వివిధ గ్రామాల ప్రజలకి కూడా ఆపద వస్తే నేనున్నానంటూ వారికి తన వంతు ఆర్థిక సహాయానందిస్తూన్న వైష్ణవి పేద ప్రజలకు చేస్తున్న సేవలని సీ.ఏం. చంద్రబాబు మెచ్చుకొని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ గా అంబుల వైష్ణవిని నియమించారు చిన్న వయస్సులో అమరావతి బ్రాడ్ అంబాసిడర్ పదవిని పొందిన ఘనతని పొంది ముదినేపల్లి మండలానికి చెరగని ముద్రవేసి పేద ప్రజల మనస్సులో సుస్థిర స్తానాన్ని సంపాదిస్తూ తన వంతు సహాయంగా సేవ చేస్తూ ముందుకు వడి,వడిగా అడుగులు వేస్తూ అమరావతి నిర్మాణం కోసం చంద్రన్న పిలుపు మేరకు తనకున్న బంగారు గొలుసు,గాజులుని అమ్మి విరాళం అందించారు,అమరావతి రాజధాని నిర్మాణం కోసం,హై కోర్ట్ నిర్మాణానికి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి,రహదారుల నిర్మాణానికి, తనకి వున్న 3ఎకరాల వ్యవసాయ భూమిలోని ఒక్క ఎకరం యాభై సెంట్లు పొలాన్ని అమ్మి 50 లక్షలు విరాళంగా చంద్రన్న కి అందించారు 2వ సారి చంద్రన్న ప్రశంసలు పొందిన వైష్ణవిని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ గా నియమించారు అమరావతి నిర్మాణం కోసం 100కోట్ల రూపాయలుని సేకరిస్తానని చంద్రన్నకి చెప్పగా సీ.అర్.డీ.ఏ.అనుమతులని ఇప్పించి బ్యాంకు ఖాతాకి ధనం జమ ఐయ్యేలా చర్యలు తీసుకునగా,నవ్యాంధ్ర నిర్మాణం కోసం చేయి చేయి కలుపుదాం అమరావతి ని అభివృద్ధి చేయటానికి కృషి చేస్తూ, వైద్య విద్యను అభ్యసిస్తూ,పేద ప్రజలకు తనవంతు సహాయం అందిస్తూ,స్కూల్స్,కాలేజీలకు విద్యార్థిని,విద్యార్థుల అవసరాలకి అనుగుణంగా తన వంతు సహాయ,సహకారాలు అందిస్తూ పచ్చని ప్రకృతి ద్వారా ప్రాణ వాయువు ఆక్సిజన్ అందించటానికి మొక్కలు పెంచాలని ప్రోత్సాహిస్తున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ,ఆమె తండ్రి డాక్టర్ మనోజ్ లు చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ మనోజ్ కి ఉత్తమ తండ్రిగా, పేద ప్రజలకి చేస్తున్న సేవలనందిస్తున్నందుకు స్వచ్ఛంద సంస్తలు ద్వారా పలుసార్లు అవార్డులు అందుకొని ముందుకు అడుగులు వేస్తున్న డాక్టర్ మనోజ్,అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవిలకు ఆనందం తో శుభాకాంక్షలు తెలియచేస్తూ,వారికి బాసటగా నిలిచి అమరావతి అభివృద్ధి కోసం తమ వంతు సహాయ,సహకారాలందిస్తున్న ప్రజలందరికి తమ ధన్యవాదాలు తెలియచేసారు.

# కుల మత భేదంలేకుండా అందరూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషం





**నమస్తే హైదరాబాద్ :** కుల మత భేదంలేకుండా అందరూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి ముదినేపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు సత్యనారాయణ ముదినేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో.. సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా హెచ్.డీ.ఎస్. కమిటీ చైర్మన్ మరియు ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ పాల్గొని, ఎం.పీ.పీ. మాట్లాడుతూ క్రిస్మస్ అంటే సంతోషకమైన పండుగ అని జీవితం యొక్క పరిపూర్ణత యేసు నందు గుప్తమై ఉందని అన్నారు...అనంతరం ఈ వేడుకల్లో పాల్గొని సెమీ క్రిస్మస్ కేకును కట్ చేశారు. అనంతరం జరిగిన ప్రార్థనలో, ప్రభువు యేసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని, బైబిల్ చదివి జ్ఞానం పొందడం ద్వారా ఆయన మార్గంలో నడిచిన వారం అవుతామని సూచించారు. కొవ్వొత్తులు వెలిగించి ఒకరికొకరికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కి వచ్చే రోగులు ఇబ్బంది పడకుండా ఎం.పీ.పీ. రామిశెట్టి తన సొంత ఖర్చులతో 50 కుర్చీలను ఉచితంగా సెమీ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా హాస్పిటల్ కి బహుకరించారు ఈ కార్యక్రమం లో వైద్య అధికారులు శాంతి శ్రీ ,స్వాతి, ఇతర వైద్య సిబ్బంది ఏ.ఎన్.ఎం.లు తదితరులు పాల్గొన్నారు

# 99 పైసల భూమి: నారా లోకేష్ నిర్ణయం పై ప్రజల మరియు పార్టీలో స్పందనలు



**నమస్తే హైదరాబాద్ :** ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు, ఫార్చ్యూన్ 500 కంపెనీలకు ప్రభుత్వం భూమిని ఉచితంగా లేదా 99 పైసలకే ఇచ్చినప్పుడు చాలామంది విమర్శలు చేయడం సాధారణమని. విమర్శకులు "ఉచితంగా భూమి ఇవ్వడం వల్ల కంపెనీలు వస్తాయా?" అని ప్రశ్నించారు. అయితే, ఇప్పుడు కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ప్రధాన కంపెనీలు విశాఖకు వచ్చాయని లోకేష్ చెప్పారు. భూమిని అందించడం ఒక కీలక నిర్ణయం అని లోకేష్ పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం విశాఖ అభివృద్ధి మీద స్పష్టమైన దృష్టి పెట్టి ఉత్తరాంధ్రలో పెద్ద కంపెనీలను నెలకొల్పుతోందని ఆయన తెలిపారు. ఎడ్యుసిటీ కోసం 90 శాతం భూమిని ఉచితంగా అందించిన గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు కుటుంబం యొక్క ఉదారతను ఆయన ప్రశంసించారు. ఈ సహకారాన్ని గుర్తించి, ఎడ్యుసిటీకి "మన్సాస్" అనే పేరు పెట్టడం పట్ల ప్రభుత్వం హర్షం వ్యక్తం చేస్తుందని లోకేష్ చెప్పారు. ఐఎస్బీ స్థాపన సమయంలో కూడా ఇలాంటి విమర్శలు వచ్చాయని, అయితే చివరికి అది అగ్రశ్రేణి సంస్థగా ఎదిగిందని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎడ్యుసిటీ కూడా ఇలాంటి గుర్తింపు పొందుతుందని ఆయన భావిస్తున్నారు. నారా లోకేష్ తెలిపారు, ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించనున్నాం. ఎడ్యుసిటీలో ఏవియేషన్, డ్రోన్లు, ఇంజనీరింగ్, పైలట్ శిక్షణ వంటి అంశాలను ప్రత్యేక కేంద్రాల్లో బోధిస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ రూపకల్పనపై రామ్మోహన్ నాయుడుతో చర్చలు జరిపినట్లు ఆయన చెప్పారు. అంతేకాక, ప్రభుత్వం సమగ్ర అభివృద్ధిని నిర్ధారిస్తూ "ఒకే రాజధాని" కాన్సెప్ట్‌ను అనుసరిస్తోందని లోకేష్ తెలిపారు. 23 క్లస్టర్లను ప్రణాళికలో పెట్టి, సుమారు 20 లక్షల యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరియు అశోక్ గజపతి రాజు జీపీఎస్ అయితే, లోకేష్, అదితి గజపతి రాజు, రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి అభివృద్ధికి మార్గనిర్దేశం చేసే "క్షిపణులు" లాంటివిగా వ్యవహరిస్తున్నారని ఆయన వివరించారు.

# పీపీపీ విధానంపై కేంద్రమంత్రిని వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించారని ఆరోపణ




**నమస్తే హైదరాబాద్ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు న్యాయస్థానాల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు హాజరుకాకపోవడమే దీనికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన చంద్రబాబు, పలు రాజకీయ, పార్టీ అంశాలపై స్పందించారు.తిరుమల పరకామణి చోరీ కేసును సాధారణ దొంగతనంగా చూడటాన్ని హైకోర్టు తప్పుపట్టిందని గుర్తుచేశారు. ఇది భక్తుల మనోభావాలతో ముడిపడిన తీవ్రమైన విషయమన్నారు. అలాగే, పీపీపీ విధానంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని, అయితే ఆమె గట్టిగా స్పందించడంతో వారు వెనక్కి తగ్గారని తెలిపారు. పీపీపీ విధానం ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైందని, దీనివల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు.ఇదే సమయంలో పార్టీ సంస్థాగత అంశాలపైనా చంద్రబాబు దృష్టి సారించారు. టీడీపీ జిల్లా కమిటీల అధ్యక్ష పదవుల నియామకంపై త్రిసభ్య కమిటీలతో చర్చలు జరిపినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం ఉన్నందున, పార్టీలో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రస్తుతమున్న 28.4 శాతం నుంచి 30 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.రెండు రోజుల్లో జిల్లా అధ్యక్షుల జాబితాను ప్రకటిస్తామని, నెలాఖరులోగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకోసారి కమిటీల పనితీరును సమీక్షిస్తానని, పనిచేయని వారిని నిర్మొహమాటంగా తొలగిస్తానని హెచ్చరించారు. జనవరి నుంచి నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో పార్టీ క్యాలెండర్ ప్రకారం పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

# విజన్ ఉన్న నేతలను విజన్ లేనివారు ఎగతాళి చేస్తారన్న లోకేష్



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలోని వర్క్ ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం మంత్రి లోకేశ్ సమక్షంలో జరిగింది. భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని అభివృద్ధి చేయనున్నారు.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీలో 18 నెలలుగా ఏదో మ్యాజిక్ జరుగుతోందని, దాని రహస్యం ఏంటని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అడుగుతున్నారు. వారికి నేను చెప్పిన సమాధానం ఒక్కటే. మా దగ్గర మిస్సైల్స్, జీపీఎస్ ఉన్నాయి. అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు వంటి అనుభవజ్ఞులైన పెద్దలు మాకు జీపీఎస్‌లా మార్గనిర్దేశం చేస్తుంటే, రామ్మోహన్ నాయుడు, అదితి గజపతిరాజు వంటి యువ నాయకులం మిస్సైల్స్‌లా దూసుకుపోతున్నాం. మేం చరిత్ర సృష్టిస్తున్నాం" అని అన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.జీఎంఆర్ సంస్థల అధినేతను 'ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ'గా అభివర్ణించిన లోకేశ్, ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. "శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు కొందరు ఎగతాళి చేశారు. కానీ చంద్రబాబు గారి దూరదృష్టి వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయింది. ఆ ఎయిర్‌పోర్ట్ తెలంగాణ జీడీపీలో 12 శాతం వాటాను అందిస్తోంది. విజన్ ఉన్న నాయకులను, విజన్ లేని వారు ఎప్పుడూ ఎగతాళి చేస్తారు" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.ఈ ప్రాజెక్టుకు మాన్సాస్ ట్రస్ట్ ఉచితంగా భూమిని అందించడాన్ని లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాన్సాస్ భూముల మ్యాప్‌తో ముందుకు వచ్చారు. ప్రపంచ స్థాయి సంస్థ వస్తే ఉచితంగా భూమి ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం రూపాయి అయినా తీసుకోవాలని నేను సూచించినా, వారు అంగీకరించలేదు. తమ రక్తంలోనే ఏవియేషన్ ఉందని, సంస్థకు మాన్సాస్ పేరు పెడితే చాలని గొప్ప మనసు చాటుకున్నారు. పూసపాటి వంశీయులు వేలాది ఎకరాలను ప్రజల కోసం దానం చేసిన గొప్ప చరిత్ర వారిది" అని అశోక్ గజపతిరాజు, అదితిలకు కృతజ్ఞతలు తెలిపారు.కూటమి ప్రభుత్వం 'ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' విధానంతో పనిచేస్తుందని లోకేశ్ పునరుద్ఘాటించారు. "చైనా తరహాలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధి నమూనాను ఏపీలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా క్లస్టర్లను అభివృద్ధి చేసి, విద్యను పరిశ్రమలతో అనుసంధానిస్తాం. తద్వారా రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం" అని వివరించారు. 99 పైసలకే భూములు ఇవ్వడం వల్లే విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు వచ్చాయని, రాబోయే 100 రోజుల్లో మరో రెండు పెద్ద ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని కేవలం 12 నెలల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పి. అశోక్ గజపతిరాజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఊరికి ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో మీకు తెలుసా.. ఈ యాప్ ఉంటే చాలు



**నమస్తే హైదరాబాద్ :** గ్రామాలు, పల్లెల అభివృద్ధికి ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు, చర్యలు చేపడుతుంటాయి. వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేస్తుంటాయి. రోడ్లు, కరెంట్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల దగ్గర నుంచి స్కూళ్లు, ఆస్పత్రులు వంటి నిర్మాణాల వరకూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అనేక చర్యలు తీసుకుంటూ ఉంటాయి. అయితే మీ ఊరికోసం ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించింది.. ఏయే పనులు చేపట్టారనే సంగతి మీకు తెలుసా.. అలాగే కేటాయించిన నిధులలో ఏయే పనుల కోసం ఎంతెంత ఖర్చు చేశారనే దానిపై మీకు అవగాహన ఉందా.. ఇలాంటివాటి వివరాలు అందించేందుకు ప్రభుత్వం ఓ యాప్ అందుబాటులోకి తెచ్చింది. ఈ మొబైల్ యాప్ సాయంతో మీ ఊరికి ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించింది.. అందులో ఎంత ఖర్చు చేశారు.. ఏయే పనులు చేపట్టారనే సంగతి తెలుస్తుంది. ప్రజలకు ఈ వివరాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2020లో గ్రామ స్వరాజ్య పేరుతో ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మీ ఊరికి ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందనే విషయాలు తెలుసుకునేందుకు ఈ యాప్ ప్లేస్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత యాప్‌లోకి వెళ్లి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ వివరాలను ఎంచుకోవాలి.ఆ తర్వాత సబ్మిట్ చేస్తే.. ఈఆర్ డిటైల్స్, అప్రూవ్డ్ యాక్టివిటీస్, ఫైనాన్షియల్ ప్రోగ్రెస్ అనే మూడు ఆప్షన్లు ఉంటాయి. అందులో అప్రూవ్డ్ యాక్టివిటీస్ ఆప్షన్ మీద క్లిక్ చేసిన వెంటనే.. ఏయే పనులకు ఎంత నిధులు ఖర్చు చేశారో తెలుసుకోవచ్చు. అలాగే ఫైనాన్షియల్ ప్రోగ్రెస్ మీద క్లిక్ చేస్తే.. ఏ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని నిధులు వచ్చాయనేదీ తెలుస్తుంది.మరోవైపు పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభఆ ప్రాతిపదికన నిధులు విడుదల చేస్తుంటాయి. ఏటా విడుదల చేసే ఈ నిధుల సాయంతో ఆయా పంచాయతీల పరిధిలో పారిశుధ్యం, వీధిలైట్లు, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతులకు ఖర్చు చేస్తుంటారు. అలాగే ఆర్థిక సంఘం నిధులు, వెనుకబడిన జిల్లాలకు నిధుల కింద కూడా పంచాయతీలకు నిధులు కేటాయిస్తుంటారు. పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల సహకారం, ఆమోదంతో ఈ నిధులను ప్రజా ప్రయోజనాల కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

# ఏపీలో వారికి నెలకు రూ.5000 పింఛన్.. భారీగా దరఖాస్తులు

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి రాజధాని పరిధిలో భూమి లేని పేదలకు పింఛన్లు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన సీఆర్డీఏ సమావేశంలో త్రిసభ్య కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. 4929 మంది పింఛన్ల పునరుద్ధరణపై త్రిసభ్య కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అర్హులైన వారి నుంచి సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరిస్తోంది. పింఛన్ల కోసం గ్రామాల్లోని సీఆర్డీఏ కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వాలని.. లేదా గ్రామసభల సమయంలోనూ అందించవచ్చని సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు ఇటీవల ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో పింఛన్ల కోసం భూమి లేని వారి నుంచి భారీగా దరఖాస్తులు వస్తున్నాయి.అమరావతి రాజధాని గ్రామాలైన యర్రబాలెం, నవులూరు, కృష్ణాయపాలెం, నిడమర్రు, నీరుకొండ, బేతపూడి గ్రామాల్లో సోమవారం రోజున గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా పింఛన్ల కోసం రైతులు, రైతు కూలీల నుంచి భారీగా వినతులు వచ్చాయి. భూమి లేని వ్యవసాయ కూలీలకు నెలకు రూ.5 వేలు పింఛన్ అందించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ పింఛన్ కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. సుమారుగా 3298 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. దరఖాస్తుదారుల నుంచి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్సులను అధికారులు తీసుకున్నారు. పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులలో ఎక్కువగా నవులూరు నుంచి 1150, ఆ తర్వాత యర్రబాలెంలో 1100 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. రాజధాని అమరావతికి భూసమీకరణ చేసిన సమయంలో.. భూమి లేని పేదలకు పింఛన్ అందించాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా వారికి నెలకు రూ.2500 చొప్పున పింఛన్లు అందించింది. అయితే ఆ తర్వాతి కాలంలో ఈ పింఛన్ మొత్తాన్ని రూ.5000లకు పెంచారు. 2024లో వైసీపీ ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని పెంచింది. అలాగే వివిధ కారణాలతో కొంతమందికి పింఛన్లు రద్దు అయ్యాయి. అయితే 2024 ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చిన టీడీపీ.. పింఛన్లు పునరుద్ధరించాలని నిర్ణయించింది. అందులో భాగంగా అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గ్రామసభలు, సీఆర్డీఏ కార్యాలయాల్లో పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.



# గత ప్రభుత్వ రాజకీయ కక్షల వల్లే భూ సమస్యలు పెరిగాయని నాదెండ్ల మనోహర్ ఆరోపణ





**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 22%ూ% భూ సమస్యల పరిష్కారం కోసం ఏలూరు జిల్లాలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన 'మెగా 22%ూ% భూ సమస్యల పరిష్కార వేదిక'లో ఆయన పాల్గొని ప్రజలు, రైతుల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ గత ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యల కారణంగా రాష్ట్రంలో 22%ూ% భూ సమస్యలు తీవ్రంగా మారాయని ఆరోపించారు. తమకు అనుకూలంగా లేని వారి ప్రైవేట్ భూములను కూడా ఉద్దేశపూర్వకంగా 22%ూ% జాబితాలో చేర్చారని, దీనివల్ల సామాన్య ప్రజలు, రైతులు తమ భూములను అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి, రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు చర్యలు చేపట్టారని తెలిపారు.ఈ ప్రత్యేక వేదిక ద్వారా జిల్లాలోని 27 మండలాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, 90 శాతం సమస్యలను ఇదే రోజు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దేవాదాయ, ఇతర శాఖలకు సంబంధించిన భూముల సమస్యలను ఒకటి, రెండు వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. మంత్రి, ఎమ్మెల్యేలు స్వయంగా వినతులు స్వీకరించడంపై రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్వీ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు టీటీడీ గుడ్ న్యూస్



**నమస్తే హైదరాబాద్ :** భక్తుల సౌకర్యమే లక్ష్యంగా టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం జరిగిన టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. తిరుపతిలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మించాలని నిర్ణయించిన టీటీడీ .. ఇందుకు ప్లానింగ్ కోసం ఆర్కిటెక్ నియామకం చేపట్టాలని తీర్మానించింది. ఇక విద్యార్థులకు కూడా టీటీడీ పాలకమండలి శుభవార్త వినిపించింది. ఎస్వీ జూనియర్ కాలేజీల డేస్కాలర్లకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాలని నిర్ణయించింది. సమావేశం అనంతరం ఈ వివరాలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంట్ జూనియర్ కాలేజీల విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం తరహాలోనే.. టీటీడీ ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో చదివే డేస్కాలర్‌లకు మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.మరోవైపు టీటీడీ బోర్డు నియమించిన విద్యాశాఖ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా... టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా ఆయా విద్యాసంస్థలలో సీసీ కెమెరాలు, కంప్యూటర్లు, వీటికి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ల ఏర్పాటుతో పాటుగా అవసరమైన సిబ్బంది, ఇతర సౌకర్యాలను కల్పించేందుకు టీటీడీ ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. అలాగే విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కాలేజీలో ప్రస్తుతం ఉన్న 2100 హాస్టల్ సీట్లకు అదనంగా.. మరో 270 హాస్టల్ సీట్లు పెంచాలని టీటీడీ పాలకమండలి నిర్ణయించింది.మరోవైపు తిరుమల రహదారులకు సంబంధించి టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్ళకు శ్రీవారి నామాల పేర్లను పెట్టాలని టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించింది. వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనలలో ఉన్న శ్రీవారి నామాలతో వీటికి నామకరణం చేయాలని నిర్ణయించిన టీటీడీ.. ఇందుకోసం కమిటీ ఏర్పాటు చేసింది. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ చక్రవర్తి రంగనాథన్, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ప్రభాకర్ కృష్ణమూర్తిలతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో.. టీటీడీ ఈవోఅనిల్‌కుమార్ సింఘాల్, ఏఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** జంకే వెంకటరెడ్డి , ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్న అన్నా వెంకట రాంబాబు పరిశీలకులు జంకే వెంకటరెడ్డి , స్వల్ప అస్వస్థత కారణంగా తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు , ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా అన్నా కృష్ణ చైతన్య , టౌన్ అధ్యక్షులు షేక్ సలీమ్ , సుబ్బారెడ్డి , గోలమారి సత్యనారాయణ రెడ్డి , ఉడుముల కోటి రెడ్డి , తదితర నాయకులు పాల్గొన్నారు.

# సినిమా



## అక్షరాలా 1,758 కిలోమీటర్లు..

### అల్లు అర్జున్ కోసం సైకిల్‌పై వచ్చిన అభిమాని.

పుష్ప 2 సినిమాతో పాన్ వరల్డ్ స్టార్ గా మారిపోయాడు అల్లు అర్జున్. ఇప్పుడు అతనికి ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఈ క్రమంలోనే ఒక వీరాభిమాని అల్లు అర్జున్ ను కలిసేందుకు పెద్ద సాహసమే చేశాడు. ఏకంగా వేల కిలోమీటర్లు సైకిల్ తొక్కుతూ హైదరాబాద్ చేరుకొని తన ఫేవరెట్ హీరోని కలిశాడు. ఆ వీరాభిమాని పేరెంటో కచ్చితంగా తెలియదు కానీ నార్త్ ఇండియాకు చెందిన ఆ వ్యక్తి అల్లు అర్జున్ ని కలవడం కోసం ఏకంగా 1,758 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న బన్నీ కూడా ఆ అభిమానిని ఆప్యాయంగా పలకరించాడు. ఫ్యామిలీ, క్షేమ సమాచారం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నాడు. అంతేకాదు అతనితో ఫొటోలు, సెల్ఫీలు దిగాడు. చివరగా ఆ వీరాభిమానికి కొంత ఆర్థిక సాయం చేశాడు. అయితే ఇది ఇప్పుడు జరిగింది కాదు.. కొన్ని నెలల క్రితం జరిగిన సంఘటన ఇది. కానీ కొందరు నెటిజన్లు మళ్లీ ఆ అభిమాని ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ బాగా వైరల్ చేస్తున్నారు. వీటిని చూసిన బన్నీ అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. పుష్ప 2 తర్వాత కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో ఓ సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ పాన్ వరల్డ్ మూవీలో బాలీవుడ్ అందాల తార దీపికా పదుకొణె హీరోయిన్ గా నటిస్తోంది. సుమారు 800 కోట్ల భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తోంది సన్ పిక్చర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ తరహాలో హాలీవుడ్ లెవెల్ లో ఈ మూవీ తెరకెక్కనుందని సమాచారం. త్వరలోనే ఈ మూవీ నుంచి మరిన్ని అప్ డేట్స్ రానున్నట్లు తెలుస్తోంది. అయితే రాజమౌళి వారణాసి సినిమా ఈవెంట్ తరహాలో గ్రాండ్ ఈవెంట్ ద్వారా అల్లు అర్జున్ ఫస్ట్ లుక్ అలాగే టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. ఈ వేడుక మార్చి లేదా ఏప్రిల్ నెలలో ఉండబోతుందని తెలుస్తోంది.






## ఇంతకీ ఆ కూరగాయలేవో తెలుసా?

ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు తమ ఆహారంలో రకరకాల కూరగాయలను భాగం చేసుకుంటారు. అయితే, కూరగాయలు వండుకుని తినడం వల్ల వాటిలోని పోషకాలు గరిష్టంగా శరీరానికి అందుతాయని చాలామంది భావిస్తారు. కానీ, ఆరోగ్య నిపుణులు, శాస్త్రవేత్తలు చెబుతున్న దాని ప్రకారం.. కొన్ని కూరగాయలను వండటం వల్ల, ముఖ్యంగా అధిక వేడికి గురి చేయడం వల్ల వాటిలోని కీలకమైన పోషకాలు, ఎంజైమ్‌లు గణనీయంగా తగ్గిపోతాయి. అందుకే, వాటి పూర్తి ప్రయోజనాలను పొందాలంటే, ఆ కూరగాయలను పచ్చిగా తినడమే మంచిదని సలహా ఇస్తున్నారు. ఇంతకీ పచ్చిగానే తినాల్సిన కూరగాయలేవో తెలుసుకుందాం..

రెడ్ బెల్ పెప్పర్

రెడ్ బెల్ పెప్పర్‌లో విటమిన్ సి సమృద్ధిగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యానికి చాలా కీలకం. అయితే, అధిక వేడికి గురైనప్పుడు ఇందులోని విటమిన్ సి స్థాయిలు చాలా వరకు పడిపోతాయి. ఉడకబెట్టినా, ఆవిరి చేసినా పోషకాలు కోల్పోతాయి. అందుకే రెడ్ బెల్ పెప్పర్‌ను సలాడ్‌ల రూపంలో పచ్చిగా తిన్నప్పుడే గరిష్ఠ స్థాయిలో విటమిన్ సి, ఇతర పోషకాలు శరీరానికి అందుతాయి.

బ్రొకోలీజి

బ్రొకోలీని కేన్సర్‌తో పోరాడే ఆహారంగా పరిగణిస్తారు. దీనికి కారణం, ఇందులో ఉండే ప్రత్యేకమైన మైరోసినేస్ అనే ఎంజైమ్. అధిక వేడిలో ఈ ఎంజైమ్ నిష్క్రియంగా మారిపోతుంది. దాంతో, బ్రొకోలీలోని కేన్సర్ నిరోధక గుణాలు శరీరానికి అందకుండా పోతాయి. వండిన బ్రొకోలీతో పోలిస్తే.. పచ్చి బ్రొకోలీలోనే సల్ఫోరాఫేన్ అనే యాంటీ ఆక్సిడెంట్ 10 రెట్లు ఎక్కువగా లభిస్తుంది.

వెల్లుల్లిజి

దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, సల్ఫ్యూరిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లిని వేడి చేయడం వల్ల ఇందులోని ముఖ్యమైన సమ్మేళనాలైన అల్లిసిన్, ఆర్గానోసల్ఫర్ పాక్షికంగా నాశనం అవుతాయి. అందువల్ల వెల్లుల్లి పూర్తి ప్రయోజనాలు అందాలంటే, దానిని పచ్చిగా తినడమే ఉత్తమం.

ఉల్లిపాయ

ఉల్లిపాయల్లో క్వెర్సెటిన్ అనే ఫ్లేవనాయిడ్ మరియు సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఎక్కువసేపు వేడి చేసినప్పుడు ఉల్లిపాయల్లోని క్వెర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు దెబ్బతింటాయి. సాధారణ వంట పద్ధతుల్లోనూ కొన్ని ఫ్లేవనాయిడ్లు తగ్గుతాయని పరిశోధకులు గుర్తించారు. అందువల్ల పచ్చి ఉల్లిపాయలను సలాడ్‌లు లేదా డ్రెస్సింగ్‌లలో తీసుకుంటే అధిక స్థాయిలో ఫైటోన్యూట్రియెంట్లు శరీరానికి అందుతాయి. మనం తినే ఆహారం పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను అందించాలంటే, ఈ కూరగాయలను పచ్చిగా తినే అలవాటు చేసుకోవడం మంచిది.



## రాత్రి పడుకునే ముందు ఒక్క లవంగం తిన్నారనుకోండి.. ఇక..

అత్యంత ముఖ్యమైన సుగంధ ద్రవ్యాలలో ఒకటైన లవంగాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వైద్య నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ రోజు తెలుసుకుందాం. లవంగాలు ఆహారానికి రుచిని మాత్రమే కాకుండా, వాటిలోని ఔషధ గుణాలతో మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు లవంగాలు తీసుకోవడం లేదా లవంగం నీరు తాగడం వల్ల శరీరంలో అనేక సానుకూల మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. పడుకునే ముందు లవంగాలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు సూపర్‌గా మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, ఉబ్బరం వంటి సాధారణ జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. లవంగాలలో ఉండే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

అంతేకాకుండా, ఇవి శ్వాసవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో, అలాగే నోటి ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. లవంగాలు ఫైబర్, మాంగనీస్, పొటాషియం, కాల్షియం, విటమిన్ కె వంటి ఖనిజాలు, విటమిన్లతో పాటు ఫ్లేవనాయిడ్స్, యూజినాల్ వంటి ముఖ్యమైన కర్బన సమ్మేళనాలను కలిగి ఉంటాయి. అందుకే ఆయుర్వేద నిపుణులు రాత్రి నిద్రపోయే ముందు లవంగాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. లవంగాలు మెదడును ప్రశాంతపరిచే సహజ పదార్థాలను కలిగి ఉంటాయి. వీటిని తినడం వల్ల ఒత్తిడి తగ్గి, మంచి గాఢమైన నిద్రను పొందడానికి సహాయపడుతుంది. లవంగాలలోని ఔషధ గుణాలు శరీరం నుండి విషాన్ని సులభంగా తొలగించడంలో కూడా తోడ్పడతాయి. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారికి లవంగాలు ఉపశమనం కలిగిస్తాయి. వీటిలోని వెచ్చదనం, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు గొంతు నొప్పి, దగ్గు, జలుబు, కఫం వంటి సమస్యల నుండి త్వరగా విముక్తి కలిగిస్తాయని చెబుతారు. నోటి ఆరోగ్యం విషయానికి వస్తే, లవంగాలు నమలడం వల్ల దుర్వాసన తగ్గుతుంది. ఇది పంటి నొప్పి నుండి తక్షణ ఉపశమనాన్ని అందించి, ఆరోగ్యకరమైన నోటిని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా లవంగాలు మేలు చేస్తాయి. లవంగం నీరు శరీరంలో రక్త ప్రసరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడి, తద్వారా గుండె పనితీరును కూడా తోడ్పడుతుంది. లవంగాల నీటిని తయారుచేయడం చాలా సులభం. ముందుగా ఒక కప్పు నీటిలో మూడు లేదా నాలుగు లవంగాలను కలిపి ఉంచండి.

## ఐపీఎల్ మినీ వేలంలో రూ. 25.2 కోట్లు పలికిన గ్రీన్

ఐపీఎల్ 2026 మినీ వేలంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ చరిత్ర సృష్టించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) అతడిని రూ.25.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయడంతో, ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. ఈ ప్రక్రియలో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తీవ్ర బిడ్డింగ్ పోరు అందరి దృష్టిని ఆకర్షించింది.

ఇంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ పేరిట ఉండేది. అతడిని కూడా కోల్‌కతానే ఐపీఎల్ 2024 వేలంలో రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. మొత్తం ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా మాత్రం రిషభ్ పంత్ కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ అతడిని రూ.27 కోట్లకు దక్కించుకుంది. అదే వేలంలో శ్రేయస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు కొనుగోలు చేయడం మరో విశేషం.


రూ.25 కోట్ల మార్క్ దాటిన బిడ్ వచ్చినప్పటికీ, ఐపీఎల్ 2026 సీజన్‌కు గాను కామెరూన్ గ్రీన్ పొందే జీతం మాత్రం రూ.18 కోట్లకే పరిమితం కానుంది. ఇందుకు కారణం ఐపీఎల్‌లో అమలులో ఉన్న మ్యాక్సిమమ్ ఫీ రూల్. ఈ నిబంధన ప్రకారం, మినీ వేలంలో పాల్గొనే విదేశీ ఆటగాడికి చెల్లించే గరిష్ట వేతనం అత్యధిక రిటెన్షన్ స్లాబ్ రూ.18 కోట్లు మాత్రమే. ఈ ప్రకారం గ్రీన్‌కు రూ. 18 కోట్లు మాత్రమే వస్తుంది. మిగిలిన మొత్తం బీసీసీఐ నిర్వహించే ప్లేయర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు వెళ్తుందని ఐపీఎల్ వేలం నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.

ఇంత భారీ ధర పలికినా, కామెరూన్ గ్రీన్‌పై కేకేఆర్ పెట్టుబడి పెట్టడానికి కారణం అతని ఆల్‌రౌండ్ సామర్థ్యమే. ఇప్పటివరకు ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లకు ప్రాతినిధ్యం వహించిన గ్రీన్ 29 మ్యాచ్‌ల్లో 707 పరుగులు చేయడంతో పాటు 16 వికెట్లు కూడా పడగొట్టాడు. టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడం, అవసరమైతే బౌలింగ్‌లోనూ కీలక ఓవర్లు వేయగలగడమే ఇందుకు కారణం. ఆ కారణంతో ఐపీఎల్ 2026 వేలంలో అతడిపై ఫ్రాంచైజీలు భారీగా పోటీ పడ్డాయి. చివరికి కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకుంది.



## యాక్సలరేటెడ్ రౌండ్‌లో రూ.13 కోట్లు పలికిన లివింగ్‌స్టోన్

రౌండ్ 1లో వేలానికి వచ్చి అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన మాన్‌స్టర్ బ్యాటర్ లియామ్ లివింగ్‌స్టోన్‌కు యాక్సలరేటెడ్ రౌండ్‌లో మంచి డిమాండ్ వచ్చింది. రూ. 2 కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చిన లివింగ్‌స్టోన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆసక్తి చూపింది. తొలుత గుజరాత్ టైటాన్స్ ఫ్రాంఛైజీ సన్‌రైజర్స్‌తో పోటీ పడగా.. ఆ తర్వాత సంజీవ్ గోయెంకా లివింగ్‌స్టోన్ ధరను అమాంతం పెంచేశాడు. దాంతో చిర్రెత్తుకొచ్చిన కావ్య మారన్ భారీ ధరకు కొనుగోలు చేసింది.ఐపీఎల్ 2026 మినీ వేలంలో లియామ్ లివింగ్‌స్టోన్ రూ. 13 కోట్ల ధరకు అమ్ముడయ్యాడు. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంఛైజీ తమ పర్స్‌లో ఉన్న డబ్బులతో చివరి వరకు బిడ్డింగ్ చేసింది. కానీ లివింగ్‌స్టోన్ కోసమే ఎదురుచూస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రూ. 13 కోట్లకు సొంతం చేసుకుంది. దాంతో తొలి రౌండ్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన లియామ్ లివింగ్‌స్టోన్‌కు మంచి ధరే వచ్చింది.కావ్య మారన్ ఆసక్తి చూసిన సంజీవ్ గోయెంకా కావాలనే లివింగ్‌స్టోన్ ధరను పెంచుతూ వెళ్లాడు. ఒకానొక దశలో కావ్య మారన్ తన చేతిలో ఉన్న బిడ్ పోస్టర్‌ను దించకుండా అలానే ఉంచింది. దాంతో గోయెంకా కావాలనే తమ పర్స్‌లో ఉన్నంత వరకు బిడ్ చేస్తూ వెళ్లాడు. మిగతా ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపకపోవడం, వాళ్ల పర్స్‌లో అంత మనీ లేకపోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ లివింగ్‌స్టోన్‌ను దక్కించుకుంది.ఐపీఎల్ 2026 మినీ వేలంలో కామెరూన్ గ్రీన్ అత్యధికంగా రూ. 25.20 కోట్లు పలికాడు. ఓవర్సీస్ ప్లేయర్లలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. గ్రీన్ తర్వాత మతీషా పతిరణ రూ. 18 కోట్లు పలకాడు. ఈ ఇద్దర్నీ కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకుంది. కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్ రూ. 14.2 కోట్లు ధర పలికి రికార్డు సృష్టించారు. ఆ తర్వాత లియామ్ లివింగ్‌స్టోన్ రూ.13 కోట్లు పలకడం విశేషం. మినీ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ లియామ్ లివింగ్‌స్టోన్ మినహా మిగతా అందర్నీ అన్‌క్యాప్డ్ ఇండియన్ ప్లేయర్లనే సొంతం చేసుకోవడం విశేషం. సన్‌రైజర్స్ సొంతం చేసుకున్న ఆటగాళ్ల వీళ్లే.. లియామ్ లివింగ్‌స్టోన్, సలీల్ అరోరా, క్రైన్స్ ఫులేత్రా, ప్రఫుల్ హింజే, ఓంకార్ తర్మాలే, అమిత్ కుమార్, షాకిబ్ హుస్సేన్, శివాంగ్ కుమార్.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..